తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
13 మార్చి 2026
పేజీలు : 8



## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు
## సెయింట్ జార్జ్ - సిబిఎస్ఇ విద్యార్థిని ఎన్.విన్మయి ఎంపిక
### సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి



**కరీంనగర్, మార్చి 12 (జనంసాక్షి) :**
స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల ( సీబీఎస్ఈ ) కు చెందిన 6వ తరగతి విద్యార్థిని ఎన్.విన్మయి విలువిద్యలో తన విజయయాత్రను కొనసాగిస్తోంది. ఇటీవల తెల్లాపూర్‌లోని 'ఏకలవ్య ఆర్చరీ అకాడమీ'లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో విన్మయి అద్భుత ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అండర్ -10 విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులతో తలపడిన విన్మయి, తన అమోఘమైన లక్ష్య ఛేదనతో అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయంతో ఆమె త్వరలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి విన్మయిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి, ఇప్పుడు జాతీయ స్థాయికి ఎంపికవ్వడం విన్మయి పట్టుదలకు నిదర్శనం, జాతీయ స్థాయిలో కూడా పథకం సాధించి మన జిల్లాకు, రాష్ట్రానికి, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంప్
### ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఆర్మూర్, మార్చి 12 (జనంసాక్షి):**
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సర్పంచ్ అప్పాల గణేష్, ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంప్ గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రం నిర్వహణ గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస,వారి డాక్టర్ బృందాన్ని అడిగి తెలుసుకున్నారు.రోజు వారి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు ఆరోగ్యపరంగా పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ హెల్త్ క్యాంపులో సుమారు 130 మంది పేషెంట్లు వైద్యులను సంప్రదించి అనారోగ్య సమస్యలు చెప్పుకున్నారు. హెల్త్ క్యాంపులో గైనకాలజిస్ట్, చిల్డ్రన్స్, దంత, కంటి, ఆర్థోపెడిక్స్, జనరల్ ఫిజీషియన్ వైద్యులు పాల్గొన్నారు. మొత్తం పేషంట్లలో 38 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించి రిపోర్టర్ల నిమిత్తం నిజామాబాద్ కు పంపించారు. 128 మందికి హెల్త్ క్యాంపు ద్వారా ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఆమె వెంట డిఎంఎహెచ్ఓ రాజశ్రీ,డిప్యూటీ డిఎంఎహెచ్ఓ రవీందర్,ఏరియా డాక్టర్ మెడికల్ ఆఫీసర్ మానస, పిహెచ్ సి గోవింద్ పెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా
## వై. సునీల్ రావు నియామకం



**కరీంనగర్ బ్యూరో, మార్చి 12 (జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వై. సునీల్ రావు ను నియమిస్తూ పార్టీ అధిష్టానం బుధవారం రాత్రి ఉత్తర్వులు వెలువర్చింది. ఈ మేరకు బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మాజీ మేయర్ అయిన సునీల్ రావు ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు తో పాటు తనకు అన్నివేళలా అండదండలు అందిస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ అభ్యున్నతికి తనదైన శైలిలో కృషి చేస్తూనే నాయకులను కార్యకర్తలు కలుపుకొని ముందుకు సాగుతాననే విశ్వాసాన్ని సునీల్ రావు వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్తూనే, తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన తనదైన పోరాటాన్ని కొనసాగిస్తానని, బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ ప్రవీణ్ రావు ఇతర నాయకులందరి సహకారంతో పార్టీలో ఒక సైనికుడిగా పని చేస్తానని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పారమిత విద్యాసంస్థల ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్
### పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 12 (జనంసాక్షి) :** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో గురువారం రోజున విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి పలువురి ప్రశంసలను అందుకున్నారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత విద్యా సంస్థలు నిర్మాణాత్మక, వ్యవస్థీకృత, వినూత్న కార్యక్రమాల అమలుకు ప్రసిద్ధి చెందింది. పి.బి.యల్ లో ఒక సంవత్సరం పొడవునా విద్యార్థులు ప్రాజెక్ట్‌ను ఎంచుకొని సేకరణ, విచారణ , సర్వే పద్దతులలో విషయాన్ని అన్వేషిస్తారు. ప్రాజెక్టు బేస్డ్ లర్నింగ్ అనేది ఎల్లప్పుడూ విద్యార్థులలో సృజనాత్మక అంశాలను పెంపొందించి ప్రతిభను వెలికి తీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపోందించే ప్రయత్నం చేస్తుంది. గత దశాబ్దకాలంగా పారమితలో పి.బి.యల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంలో భాగంగా, అభ్యాసకులు తమ ఆసక్తికి సంబంధించిన తమలో ఉన్న ప్రతిభను జ్ఞానాన్ని బయటకు తీసుకురావడానికి, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్ నిర్వహించ్ బడింది. ఈ ఎగ్జిబిషన్‌లో 400 మంది విద్యార్థులతో అన్ని పారమిత శాఖల నుండి మొత్తం 80 గ్రూపులు పాల్గొన్నాయి. ఈ ప్రదర్శనకు తాహెర్ హుస్సేన్ , టి.మహేష్, కె. సుధాకర్, ఎ. సోమనర్సయ్య, బి. అశోక్, బి.రాజు లు యస్. ఆర్. ఆర్. కళాశాల అధ్యాపక బృందం ప్రాజెక్టులను మూల్యాంకనం చేయడానికి విచ్చేశారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, సందర్శకులు పాల్గొన్నారు. ఈ నేపద్యంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, ముఖ్య అతిథులు మాట్లాడుతూ... పారమిత పాఠశాల విద్యార్థిని విద్యార్థు లలో ఉన్న సృజనాత్మకతలను పెంపొందించడం, విద్యార్థులలో ఉన్న పరిజ్ఞాన్ని వెలికి తీయదానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన పిల్లలను సక్రమ మార్గంలో తీర్చిదిద్దే అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటని, గత రెండు దశాబ్దాలుగా ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని చూపుతుందని అనడంలో సందేహం లేదని తెలిపారు. ఇట్టి పి.బి.ఎల్ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ప్రశాంత్ , బాలాజి, శ్రీకర్, పి. బి. ఎల్ హెడ్ లలిత్ మో హన్ సాహు,సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో 8 ఏళ్ల బాలుడికి అరుదైన దవడ చికిత్స
### యశోద హాస్పిటల్స్ సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ కె.శ్రీకాంత్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 12 (జనంసాక్షి) :**
హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్యులు ఎనిమిదేళ్ల బాలుడికి సోకిన అరుదైన, ప్రమాదకరమైన దవడ క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స అందించారు. మొదట్లో ఇది ప్రాణాపాయం లేని కణితి లాగా కనిపించినప్పటికీ పరీక్షల్లో అది క్యాన్సర్‌గా తేలిందని యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ లోని యశోద హాస్పిటల్ లో విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీకాంత్ మాట్లాడుతూ... "పిల్లల్లో దవడ కణితులు చాలా అరుదుగా కనిపిస్తాయని, చిన్న బయాప్సీలు చేసినప్పుడు అవి కొన్నిసార్లు క్యాన్సర్ లేని సాధారణ గడ్డలుగా కనిపించి తప్పుదారి పట్టించవచ్చని తెలిపారు." ఈ కేసులో ప్రాథమిక బయాప్సీ నివేదిక అది క్యాన్సర్ లేని గడ్డగా సూచించినప్పటికీ తుది శస్త్రచికిత్స తర్వాత సేకరించిన నమూనాను పరీక్షించగా అది 'రాబ్డోమయోసార్కోమా' అనే అరుదైన క్యాన్సర్‌గా తేలిందని తెలిపారు. పిల్లల్లో దవడ కణితులతో వ్యవహరించేటప్పుడు సమగ్రమైన మూల్యాంకనం, అధునాతన ఇమేజింగ్, పూర్తి హిస్టోపాథలాజికల్ పరీక్షలు ఎంత ముఖ్యమో ఇది తెలియజేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముందస్తు శస్త్రచికిత్స, మల్టీడిసిప్లినరీ కేర్ (బహుళ విభాగాల చికిత్స) ఇటువంటి క్యాన్సర్ల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయని డాక్టర్ తెలిపారు. కుడివైపు దవడపై రెండు నెలలుగా వాపు , స్వల్ప నొప్పి లక్షణాలతో ఆ చిన్నారి ఆసుపత్రిలో చేరింది. క్లినికల్ పరీక్షలో కుడి దవడ ఎముక పై సుమారు 4.5 సెంటీమీటర్ల మేర గట్టి వాపు ఉన్నట్లు తేలింది. ప్రాథమిక విచారణలు, ఇతర చోట్ల చేసిన 'ఇన్సిజనల్ బయాప్సీ'లో అది 'అడోంటోజెనిక్ ఫైబ్రోమా' అని సూచించబడిందని వివరించారు. ఇది దవడకు వచ్చే అరుదైన ప్రాణాంతకం కాని కణితి అని తెలిపారు. ఈ క్రమంలో డాక్టర్ కె. శ్రీకాంత్ (సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ) నేతృత్వంలోని బృందం బాధితుడికి శస్త్రచికిత్స చేసి దవడను పునర్నిర్మించారు. క్యాన్సర్ మళ్లీ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడానికి బాలుడికి కీమోథెరపీ , రేడియోథెరపీ అందించనున్నట్లు పేర్కొన్నారు. క్యాన్సర్ నుండి రక్షణ పొందడానికి పురుషులు, మహిళలు ఇద్దరూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో పిల్లల కోసం ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఎలాంటి వ్యాధికైనా ఖచ్చితత్వంతో కూడిన శస్త్రచికిత్సలు చేయడానికి యశోద హాస్పిటల్స్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. 9 ఏళ్ల నుండి 14 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలకు, 18 ఏళ్ల వరకు ఉన్న కౌమారదశలో ఉన్న పిల్లలకు, 25 ఏళ్ల వరకు ఉన్న పెద్దలకు, అలాగే 45 ఏళ్ల వరకు ఉన్న కొంతమంది పెద్దలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ వేయించాల్సిన అవసరం ఉందని డాక్టర్ శ్రీకాంత్ నొక్కి చెప్పారు. ఎటువంటి లైంగిక కార్యకలాపాలకు ముందే హెచ్ పి వి వ్యాక్సిన్ ఇచ్చినప్పుడు అది అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని, అయితే ఆ తర్వాత అది ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాప్తిని అరికట్టడానికి అబ్బాయిలు, పురుషులు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని ఆయన సూచించారు." హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఇలాంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.

# లింగాపూర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్



గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి రామగుండం ఏరియా. 1 పరిదిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జి. 1 జి. యం. డి.లలిత్ కుమార్ సూచన మేరకు గురువారం లింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించటం జరిగినది. మెడికల్ క్యాంపునకు ఆర్జీ.1 ఎస్.ఓ.టు జియం కే.చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా హాజరై వైద్యశిబిరాన్నిప్రారంభించారు.

ఈ సందర్బంగా ముఖ్య అతిథి కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ వైద్య శిభిరం నిర్వహించటం జరుగుతుందని ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నదని తెలిపారు. ఇట్టి వైద్య శిభిరంలో సీజనల్ వ్యాధులకు సంబధించి జ్వరం, జలుబు, బిపి, షుగర్, తదితర వ్యాధులకు సంబధించి 103 మందికి పరిక్షలు నిర్వహించి, తగిన మందులను ఇవ్వటం జరిగినది. వేసావి కాలం దృష్ట్యా ప్రత్యేకించి అనారోగ్య సమస్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రములో లింగాపూర్ 29 డివిజన్ కార్పోరేటర్ నిమ్మరాజుల రజని రవి, డాక్టర్ కారం పద్మ, డాక్టర్ ఆదినారాయణ, మేడిపల్లి గ్రూప్ ఏజంట్ యల్. రమేష్, డిజియం సివిల్ వరప్రసాద్, మేడిపల్లి ఓసిపి మేనేజర్ మల్లిఖార్జున్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి



**రాయికల్ జనం సాక్షి:**రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నది. ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయి. ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కమిషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉప అధ్యక్షులు యచామనేని కిరణ్ బాబు, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, వాసం లింబద్రి గంగాధరి సురేష్, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంపు



**ముస్తాబాద్ మార్చి 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో గల సాంఘిక సంస్థగా గురుకుల పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా ఆర్పిఎస్కె టీం అధ్వర్యంలో హెల్త్ గ్యాప్ నిర్వహించబడినది ఈ క్యాంపులో పిల్లలను పీడీయాట్రీష, ఎన్ డాక్టర్ రమణ పరీక్షించి అవసరమైన చికిత్స అందించారు అలాగే సిపిఆర్ కార్డీఓ పుల్మనరీ రేసు సైటేషన్ పై నిర్వహించి విద్యార్థులకు మేనేజ్మెంట్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం ఉదయ్ కుమార్ ,మండల వైద్యాధికారి అఫీగా, డాక్టర్ రమణ, వైద్య సిబ్బంది గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# దుబాయ్‌లో యుద్ధ భయం.. ఎడారిలో మూగజీవాల ఆక్రందన



**ముస్తాబాద్ మార్చి 12( జనం సాక్షి)**క్షిపణి దాడుల భయంతో దుబాయ్ వీడుతున్న ప్రవాసులు.పెంపుడు జంతువులను తీసుకెళ్లలేక స్తంభాలకు కట్టేసి పోతున్న వైనంఒమన్ సరిహద్దుల్లో పెంపుడు జంతువులకు నో ఎంట్రీపశ్చి మాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు దుబాయ్‌లో విషాదకరమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి. ఇరాన్ దాడుల భయంతో సురక్షిత ప్రాంతాలకు వెళుతున్న ప్రవాసులు.. తమతో పాటు ఇన్నాళ్లు కలిసి ఉన్న పెంపుడు జంతువులను నడిరోడ్డుపై వదిలేస్తున్నారు. యజమానులు తమ కుక్కలను స్తంభాలకు కట్టేసి అలాగే వెళ్ళిపోతున్నారు. ఆహారం, నీరు లేక అవి ఆక్రందనలు చేస్తున్నాయి. పిల్లులను అట్టపెట్టెల్లో పెట్టి, వాటిపై మమ్మల్ని క్షమించండి. వీటిని తీసుకెళ్లడం మా వల్ల కాదు అని రాసి రోడ్ల పక్కన పడేస్తున్నారు. కొంతమంది ప్రవాసులు పెంపుడు జంతువులను తరలించే ఖర్చు భరించలేక, వాటికి విషం ఇచ్చి చంపేయాలని పశువైద్యులను కోరుతుండటం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రాణం కంటే ప్రేమ చిన్నదైపోయిందన్నట్లుగా సాగుతున్న ఈ పరిణామాలు జంతు ప్రేమికులను కలచి వేస్తున్నాయి.ఎడారిలో మూగజీవాల హాహాకారాలు.రోడ్డు మార్గంలో ఒమన్ సరిహద్దులకు చేరుకుంటున్న వారు, అక్కడ జంతువులకు అనుమతి లేకపోవడంతో వాటిని ఎడారిలోనే వదిలి వెళుతున్నారు. భగభగమండే ఎండలో ఆహారం లేక అవి అలమటిస్తున్నాయి. అటు జంతు సంరక్షణ కేంద్రాలు కూడా ఇప్పటికే నిండిపోవడంతో కొత్తగా వచ్చే జంతువులను చేర్చుకోవడం వారికి భారంగా మారింది. రోజుకు వందల సంఖ్యలో ఫోన్ కాల్స్ వస్తున్నాయని స్వచ్ఛంద సంస్థలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.సరిపోని స్మార్ట్ మెషీన్ల సాయం.దుబాయ్ మున్సిపాలిటీ వీధి జంతువుల కోసం ఏర్పాటు చేసిన 'ఎహ్సన్ స్టేషన్' (ఆహారం అందించే స్మార్ట్ మెషీన్లు) ఇప్పుడు పెరుగుతున్న ఈ సంఖ్యకు సరిపోవడం లేదు. సంపన్న దేశంలో ఇలాంటి అమానవీయ ఘటనలు జరగడం పట్ల అంతర్జాతీయ స్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

# గౌతమ్ నగర్ కంపోస్ట్ యార్డును

- **పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు**
- **నగరపాలక మేయర్ మహంకాళి స్వామి**




**గోదావరిఖని, జనంసాక్షి :**తడి చెత్తను కనీపోస్ట్ ఎరువుగా రీ సైకిలింగ్ చేయడానికై కూరగాయల వ్యర్థాలను డబ్బాలో ఉంచి మునిసిపల్ పారిశుద్ధ్య వాహనాలకు అందించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం శివాజీ నగర్ కూర గాయాల మార్కెట్ లో నిర్వహించిన కార్యక్రమనీలో ఆయన మాట్లాడుతూ గౌతమినగర్ కంపోస్ట్ యార్డ్ ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . పళ్ళు , కూరగాయల వ్యర్థాలను కంపోస్ట్ గా , బయో గ్యాస్ గా మార్చేందుకు రీ సైకిలింగ్ ప్రక్రియ ఆన్ సైట్ లోనే చేపట్టేందుకు త్వరలో చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంట్లో , షాపులో డబ్బాలు పెట్టుకొని తడి చెత్త , పొడి చెత్త గా వేరు చేసి అందించాలని అన్నారు. రోడ్లు , కాలువల్లో వేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు . మార్కెట్ లో కూరగాయల వ్యాపారులతో కరచాలననీ చేస్తూ స్వచ్ఛ మార్కెట్ ? స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని కోరారు. మార్కెట్ ప్రక్కన ఉన్న పెద్ద కాలువను పరిశీలించారు . రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మనో చైతన్య మానసిక వికలాంగుల కేంద్రం వద్ద నిర్వహించిన స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోభాగంగా నిర్వహిస్తున్న సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో ట్రాన్స్ జెండర్స్ భాగస్వాములై పాలు పంచుకుంటున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రజలందరూ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాలు పంచుకోవాలని అన్నారు. ఆతరువాత నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణ పరిశీలించారు. కార్యాలయం ఆవరణ అంతా పరిశుభ్రంగా పచ్చదనంతో అందమైన లాండ్ స్కేప్ తో కళ కళ లాడేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య గారు , కార్పొరేటర్లు తిప్పారపు మానస , కల్వల పద్మావతి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్ రావు , సి డి పి ఓ అలేఖ్య , ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ జమున తదితరులు పాల్గొన్నారు. 2. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నగరాభివృద్ధికి సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి గారు కోరారు. గురువారం ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ నగరపాలక సంస్థకు సి ఎస్ ఆర్ కింద 550 ఎల్ ఇ డి లైట్లు అందజేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ గారు మాట్లాడుతూ ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడానికి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహినీచడానికి ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ సహకరించాలని కోరారు. కాగా గతంలో సమర్పించిన ప్రతిపాదనల మేరకు 70 వాట్ల లైట్లు 250 , 45 వాట్ల లైట్లు 300 ఇప్పుడు అందజేస్తున్నామని మరో 15 రోజుల్లో మరో 70 లైట్లు అందజేస్తామని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు తెలిపారు . ఈ సంధర్భంగా మేయర్ మహంకాళి స్వామి గారికి కి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. మరో వెయ్యి వీధి దీపాలు మెటీరీయల్ ఇవ్వాలని ఈ సంధర్భంగా మేయర్ గారు వారికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ యూనిట్ హెడ్ బాల సుబ్రహ్మణ్యం , ఎలెక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ సురేంద్ర బాబు , డి జి ఎం హెచ్ ఆర్ సోమ్ నాథ్ , సీనియర్ మేనేజర్ వెంకట్ రెడ్డి తో పాటు నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , ఎ సి పి శ్రీ హరి , ఎ ఇ రాంజీ పాల్గొన్నారు

## ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు.. టైమింగ్స్ ఇవే

**ముస్తాబాద్ మార్చి 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మండలంలో ఎండ తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్కూళ్లు నడవనున్నట్లు వెల్లడించారు. అన్ని ప్రైవేటు, గవర్నమెంట్, ఎయిడెడ్ స్కూళ్లు ఈ టైమింగ్స్ పాటించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రైవేటు పాఠశాలలు కూడా కచ్చితంగా ఒంటిపూట పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.



# అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు



**తంగళ్ళపల్లి,మార్చి -12(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో భవన నిర్మాణాలకు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లెళ్ళ గ్రామం లో 12 లక్షల రూపాయలతో అంగన్వాడి భవనం, 10 లక్షలతో రూపాయలతో లక్ష్మి మహిళా సమాఖ్య సంఘ నూతన భవనాలకు భూమి పూజ చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే కస్బే కట్కూర్ గ్రామం లోని రెండు మహిళా సమాఖ్య భవనాలు సమన్వయ,భగవతి మహిళా వి వో భవనాలకు 10 లక్షల చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. వాటికి కూడా భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరాల నరసింగం గౌడ్,జిల్లెళ్ళ సర్పంచ్ దుబ్బాక రజిత,కట్కూర్ సర్పంచ్ బొడ్డు స్వాతి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పబ్బతి కృష్ణారెడ్డి , మునిగల రాజు, రాజేశ్వర్ రావు, నరేందర్, శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మహిళసంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ స్టోర్ విధానం ద్వారా పనులు వేగవంతం: ఎస్ ఈ వెల్లడి



**కరీంనగర్ టౌన్ మార్చి12 ( జనం సాక్షి )**వినియో గదారులకు ,రైతులకు సేవలలో వేగాన్ని , పారదర్శకతను పెంచుతూ, క్షేత్రస్థాయిలో పనులను సులువుగా చేయడా నికి ఈ స్టోర్ విధానం ఉపయోగపడుతుందని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ తెలిపారు. ఈ విధానం ద్వారా అవసరమైన విద్యుత్ సామగ్రిని ముందుగానే ఆన్‌లైన్‌లో రిజర్వ్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందని, .అధికారులు తమకు అవసరమైన మెటీరియల్‌ను కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా సిస్టమ్‌లో నమోదు చేసి, ఈ స్టోర్స్ నుండి తీసుకుని వెంటనే పనులను ప్రారంభించే అవకాశం ఏర్పడిందన్నారు.ఇంతకు ముందు మెటీరియల్ పొందడానికి పలు దశల పేపర్ ప్రక్రియలు పూర్తి చేయాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు పేపర్‌లెస్ విధానంలో ఆన్‌లైన్ ద్వారా మెటీరియల్ బుక్ చేసి, అవసరమైనప్పుడు డ్రా చేసుకునే సౌకర్యం అందుబాటులోకి రావడంతో సమయం ఆదా అవుతుందని ఎస్‌ఈ వివరించారు. ఈ విధానం వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఈలు, ఏఈఈలు, లైన్‌మెన్లు ఇతర సిబ్బందికి మెటీరియల్ పొందడం చాల సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రైతులకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ మార్పులు, లైన్ మరమ్మత్తులు వంటి పనులను త్వరగా పూర్తి చేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.ఈ వ్యవస్థ ద్వారా మెటీరియల్ వినియోగంపై పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు అవుతుండటంతో పారదర్శకత పెరుగుతుందని, మెటీరియల్ నిల్వల నిర్వహణ కూడా సులభంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల విద్యుత్ శాఖలో ఆధునిక సాంకేతికత వినియోగం పెరిగి, సేవల నాణ్యత మరింత మెరుగుపడిందని ఎస్‌ఈ వెల్లడించారు.

# సునీతకు భారతీయ నారిశక్తి ఇంటర్నేషనల్ అవార్డు

**గోదావరిఖని, జనంసాక్షి :**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సికింద్రాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ విద్య నగర్ లోని, సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్విస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆడిటోరియంలో మన చేయూత స్వచ్ఛంద సంస్థ, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి భారతీయ నారీశక్తి జాతీయస్థాయి అవార్డును సునీత ఇందారపు కు స్ఫూర్తి సర్విస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, చైర్మన్, లయన్ డాక్టర్ సురభి శ్రీధర్,వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్, స్పూర్తి సర్వీసెస్ సొసైటీ ప్రతినిధులు, ఇండియన్ ఎన్జీవో చీఫ్ అడ్వైజర్ జిహెచ్ఎంసి బీజేపీ నాయకుడు సెక్రటరీ డాక్టర్ కాశీ విశ్వనాథ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ సరిత మాలో ప్రముఖుల చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం సునిత మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా మన చేయూత స్వచ్ఛంద సంస్థ, అధ్యక్షురాలుగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ట్రెజరర్ గా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలలో సేవలు అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని అమె తెలిపారు. తను చేస్తున్న సేవలను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని. తనకు భారతీయ నారి శక్తి ఇంటర్నేషనల్ అవార్డు ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డును అందించిన సంస్థ బాధ్యులకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని తెలిపారు. అవార్డును తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్నప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు.



# బందనకల్‌లో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు



**ముస్తాబాద్ మార్చి 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని బందనకల్ గ్రామంలో గురువారం జాతీయ ఉచిత గాలి కుట్టు వ్యాధి నిరోధిగా టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ నిఖిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ గ్రామంలో గేదెలకు పాడిపశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలు వేయడం వలన పశువులు ఆరోగ్యంగా ఉంటాయి ఈ యొక్క అవకాశాన్ని గ్రామ రైతులు సద్వినం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోగ్రామరైతులు పాల్గొన్నారు

# సేవలల్ తండాలో ఉచిత వైద్య శిబిరం



**ముస్తాబాద్ మార్చి 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామపంచాయతీలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# రుద్రంగి చేరుకున్న ఎల్లంపల్లి నీరు హర్షం వ్యక్తం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు



**రుద్రంగి మార్చి 12 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలానికి శ్రీపాద ఎల్లంపల్లి నీరు చేరుకోవడంతో కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు సంబరాలు నిర్వహించి పూలతో గోదావరి జలాలకు స్వాగతం పలికారు.మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,సర్పంచ్ గండి నారాయణ గోదావరి జలాలకు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు తమను క్షమించాలని సాంకేతిక లోపం వల్ల నీరు కొంచెం ఆలస్యంగా రావడం జరిగిందని అన్నారు.ఫిబ్రవరి నెలలోనే రైతుల పంట పొలాలకు నీరు అందించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంతగానో కృషి చేశారని, పంప్ హౌజ్ మరమ్మతులు సాంకేతిక లోపం వల్ల ఆలస్యం అయిందని గుర్తు చేశారు.ఇట్టి విషయం తెలియకుండా కొందరు ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొడుతూ రాజకీయం చేయాలని చూశారని అన్నారు.రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ ముందుచూపుతో రుద్రంగి కి ఎల్లంపల్లి నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.వ్యవసాయ పొలాలకు ఎల్లంపల్లి నీరు విడుదల చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి నీటిని విడుదల చెపిచ్చి పొలాలకు నిరందించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, పొద్దుపొడుపు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెంగని మనోహర్ నియామకం



**ముస్తాబాద్ మార్చి12 (జనం సాక్షి)** బీసీ సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెంగని మనోహర్ ను నియామకం చేసిన బీసీ సాధికారిక సంగం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య బీసీ సాధికారిక సంగం ఉత్తరా తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేం దర్ ఈ సందర్భంగా బిసి సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య గారికి ఉత్తరా తెలంగాణ జిల్లల అధ్యక్షులు పొలాస నరేందర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలను ఏకం చేస్తూ బీసీ హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఇచ్చినటువంటి బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ వెంటనే కల్పించాలని కోరారు ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చెప్పిన విధంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని చెప్పారు సుమారు 136 కులాల బీసీ బిడ్డలందరినీ ఏకం చేస్తూ బీసీల అభ్యున్నతి కోసం బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తామని అట్లాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని చెప్పారు 42 , శాతం రిజర్వేషన్ అమలు చేశాకనే ఎలక్షన్లకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు లేనట్టయితే ఖచ్చితంగాబీసీబిడ్డలనుకలుపుకొనిరాష్ట్రవ్యాప్త ఆందోళనకుసిద్ధంకావాలని పిలుపునిచ్చారు

# పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

**మల్లాపూర్, మర్చి12(జనంసాక్షి)**మండలం లోని గుండంపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలుగురువారం రోజు ప్రాథమిక పశు వైద్యశాల ముత్యం పేటకు చెందిన డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో గుండంపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గో జాతి పశువులు 10 మరియు గేదె జాతి పశువులు 121 కలిపి మొత్తం 131 పశువులకు టీకాలు వేయబడినవి. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ డప్పుల పద్మా నరసయ్య గారు, పశు వైద్య సిబ్బంది డాక్టర్ జి. అశోక్ , జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ శ్రీ ఇక్బాల్ గారు, అలాగే పశు వైద్య సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.ఈ టీకా కార్యక్రమం ద్వారా గ్రామంలోని పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించడానికి చర్యలు తీసుకున్నారు.



## కళ్యాణ లక్ష్మి - షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**మల్లాపూర్, మర్చి 12(జనంసాక్షి)** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 35,04,060/- (ముప్పై ఐదు లక్షల నాలుగు వేల అరవై రూపాయలు) విలువగల 35 కళ్యాణ లక్ష్మి ? షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజే శారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, పేద కుటుంబాల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు వేలాది కుటుంబాలకు అండగా నిలిచాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అలాగే రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్ వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చారని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ పథకాలు తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, బొడ్డు రాజేష్ ముద్దం శరత్ గౌడ్, బండి లింగస్వామి గౌడ్, కొంపెల్లి రాజు, ఎంపీడీవో జగదీష్ గౌడ్, తాసిల్దార్ శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు..

## వ్యర్థాలను బయట పడేయవద్దు

### నాన్ వెజ్ వ్యాపారుల సమావేశంలో సర్పంచ్ సంధ్య బానేష్



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని గుంజపడుగు గ్రామంలో ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం గ్రామంలోని చికెన్ సెంటర్, చేపల వ్యాపారులు, కిరాణా షాప్ యజమానులు, బేకరి యజమానులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండవేన సంధ్య - బానేష్ మాట్లాడుతూ.. చికెన్, మటన్ , చేపల నుండి వచ్చిన వ్యర్థాలను ప్రతి రోజూ చెత్తబండిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా వేయాలని, ప్రతి షాప్ ముందు డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు. తద్వారా గ్రామాన్ని స్వచ్ఛ, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కోరారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళికల భాగంగా మెగా వైద్య ఉచిత క్యాంప్



**కథలాపూర్, మార్చి 12(జనం సాక్షి )** కథలాపూర్ మండల కేంద్రంలో ని గురువారము రోజున 99 రోజుల" ప్రగతి ప్రణాళికల" భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పి.సింధుజ మేడం ఆధ్వర్యంలో మెగా క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ మెగా క్యాంపు కార్యక్రమాన్ని కథలాపూర్ స్థానిక సర్పంచ్ శ్రీ న్యావనంది శేఖర్, ఉప సర్పంచ్ ప్రసాద్ మరియు ఎంపీడీవో శంకర్ ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టినారు.వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్యులు మన కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి వ్యాధులకు సంబంధించిన వైద్యులు, వైద్య పరీక్షలు జరిపి చికిత్సలు అందించినారు. ఈ మెగా క్యాంపు ప్రోగ్రామ్ ని జగిత్యాల జిల్లా వైద్య మరియుఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత మేడం సందర్శించి ప్రతి స్పెషలిస్ట్ వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మెగా క్యాంపులో స్థానిక వైద్యాధికారి డాక్టర్ పి. సింధుజ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ రజిత, డాక్టర్ సోమేశ్వర్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఝాన్సీ కంటి వైద్య నిపుణులు, డాక్టర్ ఎస్ లక్ష్మి, దంత వైద్య నిపుణులు, ఎస్.భరత్ ఎముకల వైద్య నిపుణులు, పి.మౌనిక స్త్రీ వైద్య నిపుణురాలు, వి.సోనీ, సుప్రియ, పిల్లల వైద్య నిపుణురాలు సేవలు అందించినారు. అన్ని వివిధ రకాల వ్యాధులు గల వారిని ఈ స్పెషలిస్ట్ డాక్టర్లు ఎవరికి సంబంధించిన వారి వ్యాధిగ్రస్తుల ప్రకారం గుర్తించి మొత్తం 194 మంది పరీక్షలు జరుపుకోవడం జరిగినది.వీరిలో చికిత్స పొందిన వారి సంఖ్య 166.జగిత్యాల జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసిన వారి సంఖ్య 28 ప్రజా ప్రతినిధుల సహకారము, పాత్రికేయుల సహకారము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కతులాపూర్ వివిధ హోదాలలో గల సిబ్బంది సహకారము మరియు ఆశా కార్యకర్తల సహకారము తో ఈ కార్యక్రమం విజయవంత మైనదని డాక్టర్ పి.సింధుజ వైద్యాధికారి కృతజ్ఞతలు తెలిపినారు. కృతజ్ఞతాభివందనంతో వైద్యాధికారి మరియు సిబ్బంది కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము.

## ప్రజాపాలన , ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి



**ముస్తాబాద్ మార్చ్ 12 (జనం సాక్షి)**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్మాటా ్లడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు .ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని, జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.తమ పరిధిలోని విద్యాలయాలు, హాస్టల్ లలో పారిశుధ్య పనులు చేయించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా అని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని, వారికి సంక్షేమ శాఖ ద్వారా పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. రైతులు ఒకే పంటను సాగు చేయకుండా చూడాలని, ఇతర వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యాన్ని కొనసాగించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు తమ పదవి కాలంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు.గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారురోడ్డు ప్రమాద క్షతగాత్రులను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య సహాయం అందించే వారికి ప్రభుత్వం రహవీర్ కింద రూ. 25 వేల సహాయాన్ని అందిస్తుందని, రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రిలో రూ.1 లక్ష 50 వేల వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు.వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు.పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు పారిశుధ్య పనులు, పెండింగ్ ఫైళ్లు పరిష్కార కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆరోగ్యంవైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అరైవ్ అలైవ్పోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. సంక్షేమం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శిశు భద్రత, రక్షణ డ్రగ్స్కు నో చెప్పండివైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వ్యవసాయంవ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యంలో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. విద్యవిద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. యువజన, క్రీడలుయువజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వతేదీవరకు ఈకార్యక్రమంని ర్వహించబడుతుంది.మహిళలుమహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకుఈ కార్యక్రమంనిర్వహించబడుతుంది.పర్యావరణంఅటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తమ శాఖల పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల వివరాలు, అర్హతలు ఇతర వివరాలను వెల్లడించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలి

### గుమ్మునూరు గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవంలో

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని,(జనంసాక్షి ):** గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని, అప్పుడే గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి మంథని మండలంలోని గుమ్మనూరు గ్రామపంచాయతీ నూతన భవనాన్ని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్థానిక సర్పంచ్ చెరుకు తోట సురేష్ తో పాటు పంచాయతీ పాలకవర్గంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, పంచాయతీ పాలకవర్గం పార్టీలకతీతంగా గ్రామ ప్రజల అవసరాలు తెలుసుకొని పనిచేస్తే గ్రామంలోని ప్రజలు ఎంతో ఆనందంగా ఉంటారని, అలాగే గ్రామ పంచాయతీ కూడా అభివృద్ధి చెందుతుందని మంత్రి తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తన వంతుగా కృషిచేసి అధిక నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేశం, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# 16న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్



యైటింక్లయిన్ కాలనీ మార్చి 12 (జనంసాక్షి): కేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు దేశ కార్మిక వర్గంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నాలుగు లేబర్ కోడుల రద్దుకై ఈ16.న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్ పిలుపునిచ్చారు. గురువారం జోన్ పరిధిలో జరిగిన సమావేశంలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించడం మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లను వచ్చే ఏప్రిల్ 1 నుండి మోడీ బీజేపీ ప్రభుత్వం అమలుకు పూనుకున్నదని దీని ఫలితంగా కార్మిక వర్గం భవిష్యత్, తమ జీవితాలు అంధకారం అవుతాయన్నారు. ఈ విషయాన్ని బీజేపీ ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. భారత కార్మిక వర్గంపై ఇంత కఠినంగా, దుర్మార్గంగా బీజేపీ వ్యవహరించడం దారుణమన్నారు. కార్మిక వర్గం మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని తీవ్రంగా పోరాడాలని, అందుకు ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ16న దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కే. రాజేశ్వరి, రామగిరి మదనమ్మ,ఈ. లింగయ్య, జి.స్వామి, నాగరాజు, అక్కపాక రాయమల్లు, లింగయ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం :మండల విద్యాధికారులు



**బోధన్, మార్చి 12 ( జనంసాక్షి ) :** ఈ నెల 14వ తేదీన ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బోధన్, సాలూర మండలాలలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, సాలూర మండల విద్యాధి.కారి రాజీ మంజుష గురువారం తెలిపారు. ఈ మేరకు బోధన్ రూరల్ ప్రాంతంలో 3 పరీక్షా కేంద్రాలు సాలూర, పెంటాకుర్దు, ఆమ్దాపూర్ లలో బోధన్ పట్టణ ప్రాంతంలో 10 పరీక్షా కేంద్రాలు గవర్నమెంట్ ఉన్నత పాఠశాల జె.సి., బోధన్, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల బి.టి. నగర్, బోధన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోధన్, విజయ మేరీ హై స్కూల్, వంశీ హై స్కూల్, విద్యా వికాస్ జూనియర్ కళాశాల, బోధన్ఉషోదయ జూనియర్ కళాశాల, బోధన్, విజేత జూనియర్ కళాశాల, బోధన్, విజయసాయి ఉన్నత పాఠశాల, బోధన్, విజయసాయి జూనియర్ కళాశాల, బోధన్ కేంద్రాలలో మొత్తం 3270 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 13 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 13 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 3 మంది అదనపు డిపాంట్మెంటల్ అధికారులు, 160 మంది ఇన్విజిలేటర్లు నియమిం చబడినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షల రోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని వెళ్లి చూసుకోవాలని మండల విద్యాధికారులు సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వారు స్పష్టం చేశారు.

### మగువ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా

## అర్చన-సంతోష్ రావు



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం మగువ లయన్స్ క్లబ్ 20262027 సంవత్సరానికి గాను ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజినీర్‌గా పనిచేస్తున్న అర్చన సంతోష్ రావు అంబటిని ఎన్నుకున్నారు. మార్గదర్శకులు చార్టర్ ప్రెసిడెంట్ సోమరపు లావణ్య ,పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ లక్ష్మీవాణి ,జోన్ ఛైర్పర్సన్ జి. సునీత అద్వర్యం లో క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ప్రకటించారు. సెక్రటరీగా ఎతిరాజ్ భవాణి, ట్రెజరర్‌గా చిందం స్వరూప పటేల్ ఎన్నిక య్యారు. అలాగే క్లబ్ వైస్ ప్రెసిడెంట్లుగా శశికల ,సద్గుణ ,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గాలి సునీత ,ఇతర కార్యవర్గ సభ్యులు గ సుష్మ సింగ్ ,బీనా సింగ్ ,రజిత ,పద్మ ,జ్యోతి నియమితుల అయ్యారు .ఈ సందర్బంగా అర్చన మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో మహిళా సాధికారత, సేవా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి మగువ లయన్స్ క్లబ్ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.క్లబ్ సభ్యులు నూతన అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ, వారి నాయకత్వంలో క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## పట్టణంలో గ్యాస్ కష్టాలపై ప్రజల వెన్నంటే నిలిచిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



**బోధన్, మార్చి 12 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో గ్యాస్ వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ కౌన్సిలర్లు స్పందించారు. బోధన్ పట్టణంలో గురువారం గ్యాస్ పంపిణీ విషయంలో కొంత ఇబ్బందిశ్రీకర వాతావరణం ఏర్పడింది. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఓ ఏజెన్సీ వారు గ్యాస్ బుక్ చేయించుకున్న వినియోగ దారులకు సిలిండర్లను అందించేందుకుగాను ఏర్పాటు చేసిన స్థలంలో ఉదయం నుంచి ఎండలో సుమారు మూడు గంటల పాటు వేచి చూశారు. అయితే ఆ ప్రాంతానికి గ్యాస్ రాకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో అటుగా వెళుతున్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ముషీర్ బాబా, గుమ్మల అశోక్ రెడ్డిలు అక్కడికి వెళ్లి వినియోగదారులతో మాట్లాడారు. ఉదయం నుంచి వేచి చూస్తున్నా ఎవరు రావడంలేదని చెప్పడంతో గ్యాస్ ఏజెన్సీ వారికి ఫోన్ చేశారు. పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఏజెన్సీదేనని తేల్చి చెప్పారు. గ్యాస్ కొరత ఉండదనే విషయాన్ని అవగాహన కల్పించాలని గ్యాస్ బుక్ చేయించుకున్న వినియోగదారులకు నేరుగా గ్యాస్ సప్లై చేయాలని పట్టణ సీఐ వెంకట నారాయణ సూచించారు. వినియోగదారులు ఎండలో ఉండడడం చూసిన కౌన్సిలర్లు వారికి తాత్కాలికంగా టెంట్ వేయించి సమస్యను పరిష్కరించారు. దాంతో వినియోగ దారులు కౌన్సిల్లర్లకు కృతజ్ఞతలు తెలియ తెలిపారు.

### రాజ్యసభ సభ్యుడిని కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్, మార్చి 12 (జనం సాక్షి ) :** రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిని కలిసిన వారిలో రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ నాయకులు దొంత రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, బండ నవీన్, గంట కిరణ్ రెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

## సతీష్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన పెరుగు సతీష్ అనే యువకుడి మృతికి కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. మంథని పట్టణంలోని పోస్టుమార్టం గది వద్ద ఉన్న సతీష్ మృత దేహాన్ని సందర్శించి సతీష్ కుటుంబసభ్యులతో మాట్లాడి ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. 25 రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందా డని ఇది దురదృష్టకరమైన సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైతే అమ్మాయి ఇబ్బంది పెడుతుందని చెప్పిందో ఆ అమ్మాయి లేకుండానే పోలీసులు ఏకపక్షంగా ఇబ్బంది పెట్టడం మూలంగానే తమ్ముడు మందు సేవించాడని సతీష్ అక్కయ్య చెబుతోందన్నారు. ఓ బీసీ బిడ్డగా ఈ మట్టిలో పుట్టిన తాను ఈ సమాజాన్ని చూసి పెరిగానని, తాను పదవుల కోసం ఓట్ల కోసం పని చేయడం లేదన్నారు. సతీష్ కుటుంబానికి అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పెగ్గర్లలో లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**కథలాపూర్, మార్చి 12(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో గురువారం రోజు న పెగ్గర్ల గ్రామంలో రేకుర్తి కంటి హాస్పిటల్ వారిచే 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వ్యక్తులను 27 మందిని గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు ఫ్రీ బస్సు ద్వారా పంపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ జవిడి ప్రతాపరెడ్డి,ట్రెజరీ పిడుగు ప్రసాద్ రెడ్డి, మరియు మాజీ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సతీష్ గౌడ్, లయన్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఘనంగా ముగింపు

### వాలంటీర్ల సేవా భావానికి ప్రశంసలు




**కరీంనగర్ టౌన్ మార్చు12 ( జనం సాక్షి )**ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం చివరి రోజు వాలిడిక్టరీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామాల్లో శ్రమదానం, శుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాలంటీర్లు సమాజానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి వాలంటీర్ భవిష్యత్తులో కూడా సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ,ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి యువత ముందుకు రావడం చాలా సంతోషకరమని, ఇలాంటి శిబిరాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి గొప్ప అవకాశంగా నిలుస్తాయని పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్న వాలంటీర్ల సేవా కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో బూర్ల చంద్రశేఖర్, రాజేష్, హర్జోత్ కౌర్, కిరణ్మయి, రామకృష్ణ, అర్జున్, అర్చన, అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వాలంటీర్ల సేవలను సభలో ప్రశంసిస్తూ కార్యక్రమం ముగిసింది.

## గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం

**కథలాపూర్, మార్చి 12(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని దూలూరు గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో శ్రీమంతం కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రజియా బేగం అజీమ్, సూపర్వైజర్ హైమది, అంగన్వాడీ టీచర్లు వేగ్యరపు శారద,జూపాక దేవమ్మ, ఆశా వర్కర్ సుమలత గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**ముత్తారం మార్చి 12(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గురువారం పరామర్శించారు.అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించిన తూటి లచ్చయ్య పార్థివ దేహాని కి నివాళులర్పించి,అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య ఇటీవలే మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతు పెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి,నాయకులు రవీందర్,సమ్మయ్య,శంకర్,బాలమల్లు,తదితరులు పాల్గొన్నారు..

# బిడ్డల పెళ్లిళ్లకు రూ10వేల ఆర్థిక సహాయం



**ముత్తారం మార్చి 12(జనంసాక్షి)**ముత్తారం మండలంలోని ఒడెడ్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతి పేదింటి బిడ్డలకు రూ. 10000 అందజేస్తానని గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓడేడు గ్రామానికి చెందిన బొడ్డు సరోజన గట్టయ్య కూతురు లలిత వివాహానికి హాజరై 10000 కానుకగా అందజేశారు అలాగే ఇదే గ్రామానికి చెందిన గంధం లక్ష్మి ఓదెలు కూతురు అనూష వివాహానికి హాజరై 10000 కానుకగా అందజేశారు. ఈ రెండు వివాహాలకు హాజరై గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి హాజరై రూ20వేల కానుకగా అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డ్ మెంబర్స్ స్వప్న మహేందర్, నరెడ్ల రమేష్, కొలిపాక లక్ష్మీ చంద్రయ్య,పొలవేణి రవళి శ్రావణ్,నాయకులు ఏర్రవెల్లి పాపారావు, దాసరి రవి, ముస్కె సదానందం, తీగల రాజేశ్వరరావు, కట్కూరి రాజిరెడ్డి, బొమ్మిడి తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయండి.. కోడె రమేష్.

**గంభీరావుపేట మార్చి 12 (జనం సాక్షి);**భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందుకు గాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మార్చి 14 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారు ఆలయం నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు 40 కిలోమీటర్ల మేర అంజన్న ఆశీర్వాద పాదయాత్రను గంభీరావుపేట మండల నాయకులు భాజపా సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవస్థానం కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు దేవరాజు నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవరాజు నాయకులు పాల్గొన్నారు




# రైస్ మిల్ యాజమాన్యాలు కార్మికుల వేతనాలు పెంచాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**



జమ్మికుంట, మార్చి 12 (జనం సాక్షి):జమ్మికుంట రైస్ మిల్ యాజమాన్యాలు కార్మికులకు వేతనాలు పెంచి నూతన ఒప్పందం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో ప్లే కార్డ్స్ తో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా రైస్ మిల్ ఆపరేటర్స్ కార్మికులకు వేతనాలు పెంచాలని గత సంవత్సరం క్రితమే అగ్రిమెంట్ కాల పరిమితి ముగిసిపోయినప్పటికీ యజమాన్యాలను రెండు మూడు సార్లు సంప్రదించిన వేతన ఒప్పందం చేయడంలో తాత్సరం చేస్తున్నారని దాటవేత ధోరణితో మాట్లాడుతున్నారని ప్రభుత్వ విధానాలతో రైస్ మిల్ ఇండస్ట్రీ కుంటూ పడుతుంటే యజమాన్యాలు మాత్రం కార్మికుల వేతనాలకు ముడిపెడుతున్నారని వ్యాపార లాభనష్టాలకు కార్మికులు బాధ్యులు కారని కనీస అవసరాలు తీర్చుకునేందుకు నెలవారి జీతాలకు పనిచేస్తున్నారని అలాంటిది గత సంవత్సర కాలంగా అగ్రిమెంట్ గడువు ముగిసినప్పటికీ నూతన అగ్రిమెంట్ చేయడం లేదని వెంటనే స్పందించి యజమాన్యం చొరవ తీసుకొని యూనియన్ తో చర్చలు జరిపి కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఇ ఎస్ఐ,సదుపాయం కల్పించాలని లేనియెడల రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు రాజనర్సు,మండల అధ్యక్షులు బైరం సమ్మయ్య, కార్యదర్శి గడ్డం శోభన్, కమిటీ సభ్యులు, ఇల్లందుల సమ్మయ్య, మొగిలి, మహమ్మద్ అఫ్జల్, బిక్షపతి, వేణు, ప్రసాద్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతపై అప్రమత్తత అవసరం

**డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు**

**పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని అంతర్గాం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో, అంతర్గాం మండల కేంద్రంలో "ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల ప్రజలను ఒకేచోట సమీకరించి పిల్లల భద్రత,డ్రగ్స్ నియంత్రణ,సైబర్ నేరాలు మరియు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి గారు, ఎస్.పి. నాయక్ బంజారా (ప్రవచనకర్త) హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ బి.రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ,డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు.యువత చెడు స్నేహాలు మరియు ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఒక్కసారి డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, చదువు,కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని చెప్పారు.డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు.ఎవరైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీ తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజ్‌లు, లింకులు,ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని డీసీపీ తెలిపారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి,ఎంపీఐ రామగుండం సంతోష్ రెడ్డి,అంతర్గాం మండల సర్పంచులు, దాదాపు 300 మంది స్థానిక ప్రజలు, యువత,విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 14వ తేదీన కరీంనగర్ లో జరిగే అనభేరి ప్రభాకర్ రావు వర్ధంతిని జయప్రదం చేయండి




**కరీంనగర్ టౌన్ మార్చి 12 ( జనం సాక్షి )** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి సభ కార్యక్రమం ఈ నెల 14వ తేదీన కరీంనగర్ లోని కూరగాయల మార్కెట్ వద్ద గల అనభేరి విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అనభేరి ప్రభాకర్ రావు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పంతో సిపిఐ లో చేరాడని, సిపిఐ కరీంనగర్ జిల్లా మొట్టమొదటి కార్యదర్శిగా పనిచేశారని,ఆనాడు నిజాం నవాబ్ పరిపాలనకు వ్యతిరేకంగా రజాకార్ల ఆగడాలను ఎదిరించడానికి ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీల పిలుపుమేరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి దళ కమాండర్ గా పనిచేశారని,1947 మార్చి 14న మహమ్మదాపూర్ గుట్టల్లో నిజాం రజాకర్ పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వీరుడు ప్రభాకర్ రావు అని అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి కార్యక్రమం 77 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ జరుపుతుందని ఈ నెల 14న కూడా 78వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసన సభాపక్ష నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని, వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభ్యుదయ వాదులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సురేందర్ రెడ్డి కోరారు.

# సామాజిక సేవకు నిదర్శనం

## కొక్కెరకుంట పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు



**రామడుగు(జనంసాక్షి):** కొక్కెరకుంట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం తౌటు అజిత్ రెడ్డి మరియు పబ్బతి శ్యాముకుమార్ రెడ్డి వారి సహకారంతో, యువజన అవార్డు గ్రహిత గజ్జెల అశోక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రైనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పం చ్ వేముల కుమార్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, బత్తిని అజయ్, వార్డు సభ్యులు గోల్లే రాజు, సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు బత్తిని రాజేశం, బత్తిని సత్యనారాయణ, సుదగోని రాజయ్య, జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం చాలా అవసరమని, ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయుల బాలకృష్ణారెడ్డి, ముజీబ్ అహ్మద్, రమాదేవి, జ్యోతి విద్యార్థులు ఈ సదుపాయాన్ని అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 14 న జరిగే అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి




**కరీంనగర్ టౌన్ మార్చి 12 ( జనం సాక్షి )** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 14న చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్ర లో కార్మికులంతా పాల్గొనాలని ఉమ్మడి జిల్లా కార్మిక జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ కోరారు. ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురిలోని మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు జరుగుతున్న ఈ పాదయాత్రలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా కార్మికుల ఐక్యత మరింత బలపడటంతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించి ప్రజా సమస్యలపై అవగాహన పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులు పాదయాత్రకు మద్దతు తెలుపుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న కార్మికులు , కార్మిక సంఘాల నాయకులు ఉదయం మహాశక్తి ఆలయం వద్దకు చేరుకోవాలని, అలాగే మిగతా మండలాలు, గ్రామాలలో ఉన్న కార్మిక నాయకులు పాదయాత్రకు మార్గమధ్యంలో స్వాగతం పలుకుతూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ చాడా ఆనంద్ ఈ ప్రకటనలో కోరారు.

# మోసం చేసిన కేసులో నిందితులకు శిక్ష విధింపు



**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం చేసిన కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్మజిపేట గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ, 2006 వ సంవత్సరంలో వెగ్గలం రవికాంత్, దేవరపల్లి సంజీవ రెడ్డి అనే వ్యక్తులు ఉషా ఎయిర్‌లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించామని చెప్పి, డైరెక్టర్ కోటా కింద షేర్లు తీసుకుంటే మూడు సంవత్సరాల్లో పెట్టుబడిని మూడు రెట్లు చేస్తామని నమ్మించి మోసం చేశారు. వారి మాటలు నమ్మి ఫిర్యాదుదారు సహా 24 మంది రైతులు అప్పులు చేసి మొత్తం రూ. 27,00,000/- పెట్టుబడి పెట్టారు. గడువు పూర్తైన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పటికీ నిందితులు వివిధ కారణాలు చెప్పి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు అందడంతో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేయగా వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె. జ్యోతిర్మయ్ విచారణ అనంతరం నిందితులు వెగ్గలం రవికాంత్ , దేవరపల్లి సంజీవ రెడ్డిలకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 50, 000/- చొప్పున జరిమానా , ఫిర్యాదు దారుడికి ఇద్దరు నిందితులనుండి చెరొక రూ. 1,00,000/- మొత్తం గా రూ. 2,00,000/- పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. విక్రాంత్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా వేములవాడ రూరల్ సీఐ సి హెచ్. దేవారెడ్డి వ్యవహరించారు. వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి హెచ్ వెంకట్రాజం పర్యవేక్షణలో కేసు దర్యాప్తు నిర్వహించారు. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ గా పి.సి. 414 బి. రమేష్, సిఎంఎస్ ఎస్ఐ కె. శ్రావణ్ నిందితులకు శిక్ష పడేలా, బాధిలకు న్యాయం జరిగే విధంగా కృషి చేసినందుకు వేములవాడ రూరల్‌సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీ ధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మహాముత్తారం మండలంలోని యామాన్ పల్లి గ్రామానికి చెందిన చెందిన రత్నం అంకక్క కు 3 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సుధాకర్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రేపటి అత్యుత్తమ సమాజ నిర్మాణానికి నేటి విద్యార్థులే కీలకం



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 12 (జనంసాక్షి) :** రేపటి అత్యుత్తమ సమాజ నిర్మాణానికి నేటి విద్యార్థులే ముఖ్య వారదులని ఆర్జీ-2 ఏరియా ఎస్వోటుజీఎం మాలోతు రాముడు అన్నారు. బుధవారం రాత్రి పాఠశాలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రస్మా అధ్యక్షుడు అబ్బు కేశవరెడ్డి, కరస్పాండెంట్ పాశం ఓదేలుయాదవ్‌లు మాట్లాడుతూ... ప్రిద్యార్థుల భవిష్యత్తుకు, ప్రగతికి తొలిమెట్టు 10వ తరగతి పరీక్షలు కాబట్టి ఏకాగ్రతతో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఈ పరీక్షలలో ప్రతిభ చాటాలని కోరారు. క్రమశిక్షణ విద్యార్థి జీవన విధానానికి దిక్సూచిగా పని చేస్తుందని, క్రమశిక్షణతో భవిష్యత్‌లో మంచి విజయాలు సాధించాలని కోరారు. ఆనంతరం విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్‌రావు, సిబ్బంది వనిత, పద్మ, సునీత, అమల, రిజ్వానా, సుహాసిని,రమేష్, మాధవీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన హిందూవాహినీ కమిటీ



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 12 (జనంసాక్షి):** పట్టణములో నూతనంగా హిందూవాహినీ కమిటీ గురువారం బీఎంఎస్ కార్యాలయంలో ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హిందువాహిని రాష్ట్ర కమిటీ మెంబర్ సంతోష్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా సహ సంయోజక్ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక చేయడం జరిగింది. ఆనంతరం సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ హిందూ బంధువుల ఐక్యతను, హిందూ సంప్రదాయాలు, హిందుత్వాన్ని కాపాడుకుంటూ హిందుత్వాన్ని బలపరచుకోవాలని సూచించారు. హిందు వాహిని 8వ కాలనీ సంయోజక్‌గా మండ సాయి ప్రణీత్, సహాసంయోజక్‌లుగా ఆకోజి శివ కుమార్, రామంచ శ్రావణ్ కుమార్, పెద్ది శ్రీచరణ్ రెడ్డి, ప్రచారక్ విభాగంలో ఎంబడి రోహిత్ కుమార్ వర్మ, యువ ప్రముక్ పాసి శశాంక్‌లు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దూడ నవీన్ కుమార్, స్వామీ, కమ్ముకొని రవి తేజ, ఇప్ప సాయి ప్రసాద్, బోయినీ అభియ, ఆకుల సాయి కుమార్, మోటపలుకుల అరుణ్ ప్రసాద్, ఆవుల జితేంద్ర, మంతెన ప్రేమ సాగర్, మూగల రేవంత్ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో హిందువాహినీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ భాష కాదు... జీవనశైలి

## ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్



**రామడుగు(జనంసాక్షి):** ఇంగ్లీష్ భాష మాత్రమే కాదు..అదొక జీవనశైలి అని ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో గురువారం నిర్వహించిన ఇంగ్లీష్ క్లబ్ క్లోజింగ్ సెరమనీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంగ్లీష్ భాష ఆధునిక కాలంలో మనుగడ సాగించడానికి అవసరమైన నైపుణ్యం అని, గ్లోబల్ కమ్యూనికేషన్, వ్యాపారం, సాంకేతికత, విద్యారంగాలలో ప్రపంచవ్యాప్తంగా కనెక్ట్ అవ్వడానికి ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఇంగ్లీష్ క్లబ్ విద్యార్థులు పరేడ్ నిర్వహించగా అతిథులు గౌరవవందనం స్వీకరించరు. ఆ తర్వాత ఇంగ్లీష్ క్లబ్ మ్యాగజైన్ను ఆవిష్కరించారు. ఇటీవల నిర్వహించిన ఇంగ్లీష్ గ్రామర్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, విశ్వమ్ ఎడ్యుటెక్ రీజినల్ హెడ్ బి.వినాయక్, టీచర్స్ పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, మున్సిపల్ చైర్మెన్ లు, కౌన్సిలర్లు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి

### గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీ లుగా తీర్చిదిద్దాలి
### భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి పథం లో ముందుండాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12(జనం సాక్షి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సర్పంచ్, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించేందుకు గురువారం కళాభారతి వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.06 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు అమలు చేయనున్న ఈ కార్యాచరణ ప్రణాళిక పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జయ జయ హే తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.అదేవిధంగా 10 థీమ్‌లపై పూర్తి అవగాహన కలిగి గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా ఉండాలని ఆయన సూచించారు.
గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, విద్యా మరియు ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను స్వచ్ఛంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు కలెక్టర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ఈ ప్రణాళికలో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు , సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపల్,ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి హాజరు నమోదు నిర్వహించారు.గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై జిల్లా పంచాయతీ అధికారి వివరించగా, తాగునీటి సరఫరా మరియు వేసవి కార్యాచరణ ప్రణాళికపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివరణ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం ,కార్యక్రమాలు, వనమహోత్సవం, నర్సరీల ఏర్పాటు, పచ్చదనం పెంపు, అలాగే పట్టణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై డి ఆర్ డి ఓ వివరించారు.
నాణ్యమైన విద్య అందించడం, మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతమైన అమలు, విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌లను తగ్గించే చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు నివాస విద్యాసంస్థల పరిస్థితిపై డి ఎస్ సి డి ఓ వివరాలు అందించారు.
మధ్యాహ్న భోజన విరామం అనంతరం ప్రసూతి, శిశు సంరక్షణ, రోగనిరోధకత, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాలకు రిఫరల్ విధానం, వెక్టర్ జనిత వ్యాధుల నియంత్రణపై డి ఎం ఆండ్ హెచ్ ఓ , డి సి హెచ్ ఓ వివరించారు.రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏసీపి నిర్వహించగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు సంబంధించిన సిపిఆర్ ప్రదర్శనను డి ఎం అండ్ హెచ్ ఓ బృందం నిర్వహించింది. డ్రగ్స్ వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరించారు.
ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, అంగన్‌వాడీ కేంద్రాల సేవలు, పోషకాహారం, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, సామ్ మామ్ కేసుల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. పంటల వైవిధ్యీకరణ, సౌర వ్యవస్థల ప్రయోజనాలు, నేల ఆరోగ్య కార్డుల జారీ, యూరియా యాప్ వినియోగం, నానో యూరియా ప్రయోజనాలపై జిల్లా వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు.
ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగుపై జిల్లా ఉద్యాన శాఖ అధికారి వివరించగా, పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ సంరక్షణపై జిల్లా అటవీ అధికారి వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం







అమలుపై పీడీ హౌసింగ్ వివరాలు అందించారు. అదనంగా క్రీడలు మరియు యువజన కార్యకలాపాల ప్రోత్సాహంపై జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, చైర్మెన్ లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమ్మర మొల్ల జయంతి సందర్భంగా కుమ్మరి కులస్తులకు పిలుపు
### టి ఆర్ కె ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 (జనంసాక్షి)**
తెలుగు సాహిత్యంలో అపూర్వమైన స్థానం సంపాదించిన మహాకవయిత్రి జయంతి సందర్భంగా కుమ్మరి కులస్తులందరికీ తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ హృదయపూర్వక పిలుపునిస్తున్నాము అని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో కుమ్మరి కులంలో సాధారణ కుటుంబంలో జన్మించి, తన ప్రతిభతో తెలుగు సాహిత్యాన్ని ఆ కాలంలోనే ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయురాలు కుమ్మర మొల్ల, ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప గౌరవాన్ని తెచ్చింది. అలాంటి మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించే మొల్ల జయంతి కార్యక్రమానికి కుమ్మరి కులానికి చెందిన ప్రజా ప్రతినిధులు, అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలనీ కోరుతున్నాం అన్నారు. యువతకు కుమ్మర మొల్ల గొప్పతనాన్ని తెలియజేసేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన కుమ్మరి కులస్తుల ఐక్యతను చాటాలని కుమ్మరి కుల సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి
### - ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి పై.శ్రీదేవి

ఆర్మూర్, మార్చి12(జనంసాక్షి):
ఆర్మూర్ లోని పెర్కిట్ లో సెయింట్ ఆన్స్ హై స్కూల్ లో పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అథితులుగా ఆర్మూర్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ పి.శ్రీదేవి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే భాధ్యత ఉపాధ్యాయులకు ఉందని,పాఠశాల ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధిస్తున్నారని, విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని కోరారు.అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు.న్యాయవాదులు సంగీత ఖాందేష్, వీణ విశిష్ట అథితులుగా హాజరైన ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ థామస్, ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత,ఉపాధ్యాయులు గీత, అశ్విని,లక్ష్మి నారాయణ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త చాట్లశ్రీశైలం భౌతికకాయానికి నివాళులర్పించిన షబ్బీర్అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 (జనం సాక్షి)**
కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు చాట్ల శ్రీశైలం ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో గురువారం నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై నివాళులర్పించారు.కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్ అలీ, చాట్ల శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి వారి స్మృతిని స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,చాట్ల శ్రీశైలం కామారెడ్డి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా మాత్రమే కాకుండా, అనేక మందికి ఉపాధి కల్పించిన దాతృత్వ స్వభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తమ వ్యాపార సంస్థల ద్వారా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, సమాజానికి సేవలందించిన వ్యక్తి అని ఆయన కొనియాడారు.అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా శ్రీశైలం ఎల్లప్పుడూ ముందుండేవారని, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ వెనుకాడని మంచి మనసున్న వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని షబ్బీర్ అలీ తెలిపారు.శ్రీశైలం మృతి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, కామారెడ్డి జిల్లాలో ఆయన సంస్థలతో అనుబంధం ఉన్న వేలాది కుటుంబాలకు తీరని లోటని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజికవేత్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని చాట్ల శ్రీశైలం కి నివాళులర్పించారు.

# గ్రంథాలయ పునర్నిర్మాణానికి కృషి చేయండి



❍ యువత భవిష్యత్తుకు నాంది వేయండి

❍ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు వినతి పత్రం అందజేసినబి ర్ యస్ రాష్ట్ర నాయకులు, పడాల సతీష్ గౌడ్

**సుల్తానాబాద్,మార్చి 12(జనంసాక్షి) :** జిల్లా గ్రంథాలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టి, క్షేత్రస్థాయిలో యువత భవిష్యత్తుకు నాంది వేయాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పడాల సతీష్ గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ నేటి నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి నిమిత్తం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రంథాలయాలలో సరియైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రూప్స్ ప్రిపేర్ కావాలంటే నిరుద్యోగ విద్యార్థులకు సరియైన పుస్తకాలు లేక, చదువుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతోపాటు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ చొరవ చూపాలన్నారు. విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే, గ్రంథాలయాలు దేవాలయాలుగా మారే పరిస్థితి రావాలని, గ్రంథాలయాలలో విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయ వ్యవస్థ భ్రష్టు పట్టిందని, గ్రంథాలయాలకు సొంత భవనాలు లేక విద్యార్థిని విద్యార్థులకు శాపంగా మారాయన్నారు. ఇప్పటికైనా విద్యార్థిని విద్యార్థుల యువత నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయాలను క్షేత్రస్థాయిలో త్వరితగతిన నిర్మాణం చేసి పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని పడాల సతీష్ గౌడ్ కోరారు. గ్రంథాలయాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేసవికాలంలో ఏ లాంటి ఇబ్బందులు లేకుండా కూలర్లు సమకూర్చి విద్యార్థులు పుస్తక పఠన చేసే విధంగా చర్యలు చేపట్టాలని, పడాల సతీష్ గౌడ్ కోరారు. మంచినీటి సౌకర్యాన్ని కూడా కల్పించాలన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకేట్లు పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, మార్చి 12, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి తన ఉదారత్వం చాటుకున్నాడు. ఉపాధిహామి పనులు జరుగుతున్న పని ప్రదేశాన్ని బుధవారం సందర్శించినప్పుడు వారి సమస్యలు తెలుసుకొని గురువారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేశారు. మజ్జిగ పంపిణీ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ రమేష్ గౌడ్‌కు ఉపాధి హామీ కూలీలు, ఉపాధి హామి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## పోగోట్టుకున్న ఫోన్‌ను బాధితునికి అందించిన ఎస్ఐ



**ఎల్లారెడ్డిపేట, మార్చి 12, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మస్కూరి శ్రీనివాస్ వ్యక్తిగత పనులపై రాజన్నపేట గ్రామానికి వెళుతుండగా దారిలో తన ఫోన్ కిందపడిపోగా శుక్రవారం బాధితునికి సెల్ ఫోన్ అప్పగించారు. శ్రీనివాస్ దుమాల గ్రామ బ్రిడ్జి దగ్గరలో సెల్ ఫోన్‌ను పోగొట్టుకోగా మొగుళ్ళ మధు అనే వ్యక్తికి అట్టి ఫోన్ దొరకగా పోలీస్ స్టేషన్ వచ్చి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. బాధితున్ని పిలిపించి మొగుళ్ళ మధు చేతుల మీదుగా మస్కూరి శ్రీనివాస్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. దొరికిన ఫోన్‌ను నిజాయితీగా అప్పజెప్పిన మొగుళ్ళ మధును ఎస్ఐ రాహుల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలి

### కేంద్రమంత్రి రామ్మోహన్రావు కు ఎమ్మెల్యే వినతిపత్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 (జనం సాక్షి)** కామారెడ్డిలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి వినతి పత్రం అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశాడు.రాష్ట్ర రాజధానికి అతి తక్కువ దూరంలో జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ అందుబాటులో ఉండి ప్రభుత్వ భూమి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తే కామారెడ్డి అభివృద్ధి చెందటమే కాకుండా పైలెట్ శిక్షణ ఉంటే యువతకి కూడా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి అని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 12 (జనం సాక్షి)

ఈ నెల 14 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు, అధికారులు కోసం సూచనలుజిల్లా లో పదవ తరగతి పరీక్షలు ఈ సంవత్సరం మార్చ్ 14. నుండి ఏప్రిల్ 16 వరకు మొత్తం 65 రెగ్యులర్ సెంటర్లలో జరుగనున్నాయి. మొత్తం 13,154 విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు.చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్టుమెంటల్ అధికారులు 65,ఇన్విజిలేటర్లు 739,పరీక్షా సమయం: ఉదయం 09:30 నుండి 12:30 వరకు.విద్యార్థులు తమ కేటాయించిన కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరాలి.హాల్ టికెట్ అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు www.bse. telangana.gov.inపరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్ మాత్రమే తీసుకెళ్ళాలి.నిషేధిత వస్తువులు సెల్ ఫోన్లు, పేజర్లు, క్యాల్క్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పాఠ్యపుస్తకాలు, ప్రింటెడ్ మెటీరియల్స్, నకలులు నేరుగా కేంద్రానికి తీసుకురావడం అనుమతించబడదు. పరీక్షా వ్యవహారం విద్యార్థులు పరీక్ష సమయంలో కేంద్రం నుంచి బయటకు వెళ్ళకూడదు, సమాధాన పత్రం పూర్తయినప్పటికీ, కేటాయించిన సమయం ముగిసే వరకు హాల్ లో ఉండాలి.హాల్ టికెట్ లేదా ఓఎంఆర్ షీట్ లో ఏవైనా తప్పులు ఉంటే, ఇన్విజిలేటర్ లేదా చీఫ్ సూపరింటెండెంట్ కి వెంటనే తెలియచేయాలి.కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9959670118 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏవో కు వినతిపత్రం అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 (జనం సాక్షి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిషత్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల సమస్యలపై ఏవోకి వినతిపత్రం అందించడం జరిగింది డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ ని, వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య ని సస్పెండ్ చేయాలని డిమాండ్కామారెడ్డి డిగ్రీ కళాశాలలో కళాశాల సమస్యలపై నెల రోజుల కిందట ప్రిన్సిపాల్ ఛాంబర్ ముట్టడిస్తే ప్రిన్సిపాల్ 10 రోజులలో విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తారని అని చెప్పి ఇప్పటివరకు కూడా ఎలాంటి మార్పు చేయలేని కారణంగా వారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాం. డిగ్రీ కళాశాలకు ఆటోనమాస్ గుర్తింపు వచ్చినప్పటినుండి కలశాలను బ్రస్టు పట్టిస్తు అలాగే ఆన్ సి సి గ్రౌండ్ , కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోవడం తో పాములు కళాశాలకు ప్రవేశిస్తునై ,విద్యార్థులకు త్రాగడానికి సమయానికి నీరు లేని పరిస్థితి, బాత్రూంలో పరిశుభ్రంగా ఉండకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ప్రిన్సిపాల్ విజయ్ సార్ , వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య సార్ పై కట్టిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ అల్తాఫ్, స్వస్తిక్ ,కార్యకర్తలు రాకేష్,సిద్ధు, భారత్,శ్రీరామ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## పాత వాహనాలు దగ్ధం..

**ఆర్మూర్, మార్చి 12 (జనంసాక్షి):**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.పాత పోలీస్ స్టేషన్ భవనం వెనుక నిలిపి ఉన్న పాత వాహనాలు దగ్ధం అయ్యాయి.ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..వేసవి కారణంగా పొదల్లో మంటలు చెలరేగి పాత వాహనాల వరకు వ్యాప్తి చెందాయి.ఈ ఘటనతో బైకులు,ఆటోలు కాలిపోయాయి.ఫైర్ సిబ్బంది పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చేరుకొని మంటలను ఆర్పి వేసినట్లు తెలిపారు.




## ప్రాణం తీసిన బోరు పంచాయతీ

### మామను అతికిరాతకంగా నరికి చంపిన మేనల్లుడు



**నిజామాబాద్ బ్యూరో, మార్చి 13 (జనం సాక్షి)** పాత కక్షలు పడగవిప్పాయి బోరు వివాదం చివరకు ప్రాణం తీసింది. రాజకీయంగా ఎదిగిన మామ పై పెంచుకున్న కక్ష నీటి బోరు సీజ్ చేసిన వ్యవహారం వెరసి ఓ మాజీ ఎంపీపీ వరుసగా మూడోసారి సర్పంచ్ గా గెలిచిన ప్రజాప్రతినిధిని బలి తీసుకున్నాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్ ఇమ్మడి గోపి బుధవారం రాత్రి తన మేనల్లుడు సతీష్ చేతిలో దారుణంగా హత్యకు గురయ్యారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. లింగాపూర్ గ్రామపంచాయతీకి చెందిన నీటి బోరును అదే గ్రామానికి చెందిన సతీష్ అక్రమంగా వాడుతున్నాడు అన్న ఫిర్యాదు తో వివాదం మొదలైంది. దీనిపై సర్పంచ్ గోపి వెంటనే స్పందించి బుధవారం ఉదయం బోరును సీజ్ చేయించారు. ఇదే తరుణంలో గత పంచాయతీ ఎన్నికల నాటి నుంచి మామ మేనల్లుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా రాజకీయ శత్రుత్వం ఉన్నట్లు సమాచారం. అప్పట్లో గోపి తన భార్యను సర్పంచ్ బరిలో నిలపగా మేనల్లుడు సతీష్ మామకు ఎదురెల్లి పోటీ చేశాడు అప్పటినుంచి సతీష్ ప్రతి విషయంలోనూ మామకు అడ్డుతగలడంతో కక్షపెంచుకున్నట్లు తెలుస్తుంది. బోరు సీజ్ చేసిన వ్యవహారంతో రగిలిపోయిన సతీష్ మామ గోపికి అంతమొందించాలని స్కెచ్ వేశాడు. బుధవారం రాత్రి గోపి పని నిమిత్తం గౌరవరం వెళ్లి కారులో తిరిగి వస్తున్నాగా సతీష్ తన అనుచరులతో కాపుకాసి గోపి కారును తమ వాహనంతో బలంగా ఢీకొట్టారు. ప్రమాదం జరిగిందని భావించిన గోపి కారు దిగగానే సతీష్ అనుచరులు ఒక్కసారిగా వేటకొడవళ్ళతో విరుచుకుపడి అతికిరాతకంగా నరకడంతో గోపి అక్కడికక్కడే రక్తం మడుగులో ప్రాణాలు విడిచారు. హత్యకు గురైన గోపికి రాజకీయంగా గట్టి పట్టు ఉన్న వ్యక్తిగా పేరుంది.. గతంలో ఆయన నక్సలైట్ ఉద్యమాల్లో ఉండి ఆ తర్వాత జనజీవన స్రవంతిలో కలిశారు. గతంలో ధర్పల్లి ఎంపీపీగా పనిచేసిన ఆయన ప్రస్తుతం మూడోసారి సర్పంచిగా సేవలు అందిస్తున్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు సతీష్ అతని ఆరుగురు అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## పాఠశాలలో షీ టీంపై అవగాహన

**పెద్ద కొడప్గల్ మార్చి 12 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం షీ టీం బాన్సువాడ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో షీ టీం ప్రారంభించారని చెప్పారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, షీ టీం మెంబెర్ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కనుకుల రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

### - ఆత్మ - వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగంపై సూచనలు

**సుల్తానాబాద్,మార్చి 12(జనంసాక్షి) :**
మండలం లోని,కనుకుల గ్రామంలోని రైతు వేదికలో ఆత్మ-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం,నానో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం పంటల దిగుబడిని పెంచుకోవడం వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కునారం వ్యవసాయ శాస్త్రవేత్త డా. సతీష్ చంద్ర మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించడం వల్ల దీర్ఘకాలంలో భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. నానో ఎరువులను సరైన విధంగా ఉపయోగిస్తే పంటలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమార్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, ఏవో పైడితల్లి, ఏఈవోలు పద్మ, స్వప్న, రవితేజ,రాజు,ప్రశాంత్ ,పలువురు రైతులు పాల్గొన్నారు.

### సుల్తానాబాద్ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసోహం వెంకటేశ్వర్లు బ్రదర్స్ ను పరామర్శించిన స్వర్ణకార సంఘం నాయకులు



**సుల్తానాబాద్,మార్చి 12(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన, దాసోహం సరోజన దాసోహం వెంకటేశ్వర్లు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రకాష్ రావు,స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు పొలాస సత్యనారాయణ కార్పెంటర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పూసాల ఆంజనేయులు సంఘ నాయకులు జూపాక కుమారస్వామి,పల్లి రాకేష్ పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రెండవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**సుల్తానాబాద్,మార్చి 12(జనంసాక్షి) :**
గురువారం,ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా (99 రోజుల యాక్షన్ ప్లాన్) 2 వ వార్డు యందు పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనైన ది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బిరుదు రాధా కృష్ణ, వైస్ ఛైర్పర్సన్ అంతటి పుష్పలత మున్సిపల్ కమిషనర్ రమేష్ కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య కందునూరి సమత గరిగె శోభారాణి ,బాకం సాయి కిరణ్,ఉట్ల వర ప్రదీప్, చింతల రాజు,తొర్రికొండ ప్రభాకర్,కల్వల శంకరమ్మ,శ్రీమతి అమిరిశెట్టి శ్రావణి శ్రీసిద్ధ తిరుపతి,వేగోళం పద్మ గాదాసు మంజుల మున్సిపల్ అధికారులు,పారిశుద్ధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





### 99రోజుల కార్యక్రమంలో భాగంగా పలు గ్రామ అభివృద్ధి పనులు

**- సర్పంచ్ జూపాక శ్వేత**

**పెద్దపల్లి,మార్చి 12(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత- వెంకటేష్, గ్రామంలో పారిశుద్ధ్య, క్లోరినేషన్, త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం జరిగింది. రోడ్డుకిరువైపుల చెత్త తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేణి అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు..

# పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

### - సర్పంచ్ పల్లే మాధవి- నారాయణ



**పెద్దపల్లి,మార్చి 12(జనంసాక్షి) :**
కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు గ్రామ సర్పంచ్ పల్లే మాధవి నారాయణ తెలిపారు. కమాన్పూర్ మండలం పెంచికల్పేట గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం- పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని, పారిశుధ్యం విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వారితో గ్రామ ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో గల నీరా కేఫ్ నిర్వహించుటకు గాను టెండరు ఆహ్వానం

### - పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ శాఖ

**పెద్దపల్లి,మార్చి 12(జనంసాక్షి) :**
హైదరాబాద్ లో గల నీరా కేఫ్ 2 సంవత్సరాల పాటు లీజు గాను నిర్వహించుటకు జిల్లా ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో గీతా పారిశ్రామిక సంఘం ల నుంచి టెండరు ఆహ్వానించనైనది దీనికిగాను టెక్నికల్ బిడ్ కొరకు 1) రూ 1000/(ఎండి టీజీ) టడ్డి టాపర్స్ కం ఓపీ ఫైనాన్స్ కార్ప్ లిమిటెడ్ హైద్రాబాద్ (నీరాకేఫ్) పేరిట డి డి ,2) టడి కోపరేటివ్ సొసైటీ మనుగడలో ఉన్నట్టు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సర్టిఫికెట్డ లైసెన్స్ ,క్యాస్ట్ సర్టిఫికెట్ 3) ఈ ఎండి రూ 2 లక్షలు (ఎండి, టీజీ టి టి సి ఎఫ్ సి హైద్రాబాద్),4) సొసైటీ తీర్మానం చేసిన లెటర్ ,5) ఇట్టి వ్యాపారం నందు అనుభవం ఉంటే దాని సర్టిఫికెట్ ఉన్నవారుఈ (బి ఐ డి)నందు పాల్గొన వచ్చును. బిడ్ ఫైలింగ్ ప్రారంభం తేదీ .09.03.2026,చివరి తేదీ.3:00 పి ఎం, 18.03.2026.టెక్నికల్ బిడ్ ఓపెన్ చేసే తేదీ 20.03.2026 ఇతర ఫీజులు మరిన్ని వివరాలకు డబ్ల్యూ డబ్ల్యూ టీజీటీటి సి ఎఫ్ సికం. లేదా (ఎస్ హెచ్ ఓ),ఎక్సైజ్ స్టేషన్ : పెద్దపల్లి వారిని సంప్రదించగలరు.

# వేములవాడలో దారుణం

### - పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని గర్భవతిని చేసిన ఇద్దరు పిల్లల తండ్రి అరెస్ట్

### - పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న బాధితురాలు, నిందితుడు

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. పెళ్లి పేరుతో నమ్మించి ఓ యువతిని గర్భవతిని చేసిన నిందితుడిని వేములవాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల అలియాస్ ఉగిల పవన్ కళ్యాణ్ వేములవాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. అతనికి ఇదివరకే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, అదే ఆసుపత్రిలో పనిచేసే తన సహచర ఉద్యోగినితో పవన్ కళ్యాణ్ చనువుగా ఉంటూ, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడు. ఆమెను నమ్మించి శారీరకంగా అనుభవించడంతో ఆ యువతి గర్భం దాల్చింది. నిందితుడి మోసాన్ని గ్రహించిన బాధితురాలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడిని జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు దర్యాప్తు అధికారి, ఎస్.డి.పి.ఓ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## భీమేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు

### - 33 రోజుల హుండీ ఆదాయం 2,16,65,140/-



**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో గత 33 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం లెక్కింపు నిర్వహించామని ఆలయ అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపులోరూ.2,16,65,140/- నగదు రూపంలో ఆదాయం వచ్చినట్లు, ,మిశ్రమ బంగారం 161 గ్రాములు, మిశ్రమ వెండి 10 కిలోల 900 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి , పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిభిరం

**ఎల్లారెడ్డిపేట, మార్చి 12, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ప్రత్యేక వైద్య శిభిరం జరుగుతుందని మండల వైద్యాదికారి సారియా అంజుమ్ గురువారం తెలిపారు. ఈ వైద్య శిభిరంలో ఎముకల, దంత, పిల్లలకు, కండ్లకు సంబంధించిన వైద్యులు, స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించబడుతుందన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరు ఈ ప్రత్యేక వైద్య శిభిరం సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మండల వైద్యాధికారిణి సారియా అంజుమ్ కోరారు.

## రైల్వే బాధితులతో సమావేశం

**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ పట్టణ పరిధిలోని రైల్వే లైన్ కింద భూములు కోల్పోతున్న రైతులు మున్సిపల్ ఆఫీసులోని అధికారులను సంప్రదించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే లైన్ కింద భూములు కోల్పోతున్న రైతులు వచ్చేటప్పుడు



తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ప్లాట్స్ అయితే రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ జిరాక్స్ తీసుకొని రావాలని ఆయన తెలిపారు. అనంతరం ఈనెల 17న పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో రైల్వే బాధితులతో సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు గణేష్, లక్ష్మి, సంజీవ్ తదితరులు ఉన్నారు.